క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రానికి భవనం నిర్మిస్తాం..



దుస్తులు పంపిణీ చేస్తున్న సొసైటీ సభ్యులు

చర్ల రూరల్: మండలంలోని ఎర్రంపాడు గ్రామంలో గుడిసెలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని చూసి చలించిన సత్యమార్గం యూత్ సర్వీసెస్ సొసైటీ వారు అంగన్‌వాడీ కేంద్రానికి భవనం నిర్మిస్తామన్నారు. మండలంలోని ఎర్రంపాడు, చెన్నాపురం గ్రామాల్లో మంగళ వారం ఆదివాసీలకు సొసైటీ ఆధ్వర్యంలో దుస్తులు, పిల్లలకు ఆటవస్తువులు పంపిణీ చేశారు. సొసైటీ నిర్వాహకులు సరిదే శ్రీలక్ష్మి, నగేష్, చందు, జోగయ్య, ఇడమయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన రోశిరెడ్డి



ఎమ్మెల్యే నాగరాజును సన్మానిస్తున్న రోశిరెడ్డి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం మాజీ సభ్యులు యడమ కంటి రోశిరెడ్డి మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. భద్రాచలం దేవస్థానం ప్రసాదం జ్ఞాపిక అందించారు. శంకర్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

గుండాల: సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్(ప్రజాపంథా) నాయకులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని పార్టీ నాయకులు వాంకుడోత్ అజయ్, ఈసం శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... పేద ప్రజల తరఫున పోరాడే నాయకులపై నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులని సంభాషించడం తగదన్నారు. శాంతయ్య, రాజు, లక్ష్మయ్య, కిషెందర్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న బ్యాగ్ అప్పగింత

భద్రాచలంఅర్బన్: పోగొట్టుకున్న బ్యాగ్‌ను సంబంధిత వ్యక్తికి మంగళవారం అందించారు. వారం రోజుల క్రితం హైదరాబాదు నుంచి భద్రాచలానికి బస్సులో పట్టణానికి చెందిన కామిశెట్టి కృష్ణార్జునరావు వస్తుండగా బ్యాగు దొరికింది. బ్యాగులో విలువైన ల్యాప్‌టాప్ పాటు ఇతర వస్తువులు ఉండటంతో వాట్సప్ ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆ బ్యాగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలుకు చెందిన విష్ణువర్ధన్ గౌడ్‌దిగా గుర్తించి సమాచారం అందించారు. సదరు బ్యాగ్‌ను పట్టణ సీఐ నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో అప్పగించారు.

పరామర్శ..

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన భవననిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు చుంచు వీరాలు తల్లి లింగమ్మ మంగళవారం మృతి చెందగా లింగమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివాళులర్పించి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎంపీటీసీ కమటం నరేష్, నాయకులు వెంకటరెడ్డి, కృష్ణమాచారి, పర్వత నరేష్ ఉన్నారు.

మాజీ ఎంపీపీ కుటుంబానికి..

అశ్వాపురం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి చెందిన మాజీ ఎంపీపీ ఇసంపల్లి నరసింహారావు తల్లి వెంకటమ్మ మృతి చెందగా వెంకటమ్మ మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోడి అమరేందర్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు కృష్ణార్జున్‌రావు, పాపారావు, శేఖర్, సురేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు ఇవ్వాలి..

అశ్వారావుపేటరూరల్: పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఖాన్‌కు ఉన్నత స్థానాన్ని కల్పించి గుర్తింపు ఇవ్వాలని పార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్‌కే.ఉస్మాన్ బాబా కోరారు. మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో జరిగిన మైనారిటీ కమిటీ బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు ఎస్‌కే నాజీం, కరీం, జాకీర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కరకగూడెం: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బంగారుగూడెంకు చెందిన పూనెం విష్ణు తన పొలం నుంచి వచ్చేందుకు బైక్ ఎక్కుతుండగా వెనుక వైపు నుండి కరకగూడెం నుంచి మణుగూరు వెళ్తున్న బోలోరో వాహనం ఢీకొట్టి పల్టీ కొట్టింది. దీంతో విష్ణు గాయాలవడంతో స్థానికులు అతడిని ఆస్పత్రికి తరలించారు.

ప్రజాధనం గంగార్పణం..!

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు

- భవనం పూర్తి కాకముందే నెర్రెలు
- పనులపై అధికారుల పర్యవేక్షణ కరువు
- మూడేళ్ల నుంచి పనులు సాగదీస్తున్న కాంట్రాక్టర్



నిర్మాణ దశలో ఉన్న ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్

మణుగూరు రూరల్: మండలంలోని సమితిసింగారం పంచాయతీ రాజీవ్‌గాంధీనగర్ వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో రూ.4.50 కోట్లతో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ భవనం నాణ్యతకు తిలోదకాలు ఇస్తూ నిర్మితమవుతోంది. పది కాలాల పాటు వ్యాపారులకు రక్షణ నిలయంగా, ప్రజలకు సేవలందించాల్సిన భవనం గోడలు పూర్తి కాకముందే నెర్రెలు బారుతూ ప్రమాదానికి నిలయంగా మారనుంది. 2021 సంవత్సరం జులైలో మార్కెట్ భవన నిర్మాణ పనులకు అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేశారు. పట్టణంలో ప్రధాన రహదారి వెంబడి కొందరు వ్యాపారులు, రహదారి పక్కన చిరు వ్యాపారులు ఎక్కడపడితే అక్కడ కూరగాయల వ్యాపారం, మరికొందరు మాంసం విక్రయాలు కొనసాగిస్తున్నారు. తద్వారా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందనే ఉద్దేశంతో అధికారులు ఆనాటి ప్రజాప్రతినిధుల ద్వారా ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. పనుల కోసం రూ.4.50కోట్ల నిధులు మంజూరయ్యాయి.

నాసిరకంగా పనులు..

కాగా భవన నిర్మాణ పనుల నిర్వహణ కోసం నాణ్యమైన సిమెంట్, ఐరన్, కంకర, ఇసుకను వాడాల్సి ఉండగా సదరు కాంట్రాక్టర్ నాసిరకపు మెటిరియల్‌తో పనులను నిర్వహిస్తూ వస్తున్నాడు. 2021లో మొదలైన మార్కెట్ భవన నిర్మాణ పనులు రెండున్నర ఏళ్లు కావస్తున్నా నేటికీ పూర్తి కాలేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం వెరసి మార్కెట్ భవన నిర్మాణానికి మోక్షం కలగడం లేదు. కాసులకు కక్కుర్తి, కమీషన్ల కోసం కాంట్రాక్టర్ భవన నిర్మాణ పనులను నత్తనడకన కొనసాగిస్తూ.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్య పని తీరుకు భవనం మున్నాళ్ల ముచ్చటగానే మారే ప్రమాదం లేకపోలేదని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు.



నెర్రెలు బారుతున్న నిర్మాణం



నిర్మాణంలో నాసిరకపు గ్రావెల్..

కన్నెత్తి చూడని అధికారులు..

పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు సైతం కనీసం పనులను కన్నెత్తయినా చూడకపోవడంతో కాంట్రాక్టర్‌దే ఇష్టారాజ్యంగా మారిందని తెలుస్తోంది. భవన నిర్మాణంతో పట్టణ వ్యాపారులకు మేలు, ట్రాఫిక్ అంతరాయం తొలగిపోవడం అటు ఉంచి కాంట్రాక్టర్ జేబులు మాత్రం నిండుతున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం, అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల రూ4.50కోట్ల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరులా మారనుందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నిర్మాణంపై దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు, పట్టణ వ్యాపారులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే విస్తృత పర్యటన

దమ్మపేట: మండల కేంద్రం దమ్మపేట పలు గ్రామాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. దమ్మపేట గ్రామంలోని షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దమ్మపేటలో మండల గ్రామీణ వైద్యులు, మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో, ప్రజా ప్రెస్ క్లబ్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అంతకుముందుగా గండుగులపల్లి గ్రామంలోని నివాసంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్, ఎమ్మెల్యే జారేను కలిశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, చిన్నశెట్టి యుగంధర్, సాయిల నర్సీ, పగడాల రాంబాబు, కుమార్, కాసాని నాగప్రసాద్, ఎర్రా వసంతరావు, కూకలకుంట రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాబా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అధికారులు అందుబాటులో ఉండాలి

గుండాల: మండలంలో నెలకొన్న సమస్యలు, పలు అభివృద్ధి పనులపై మండలాధికారులు దృష్టి సారించి ప్రజలకు అందుబాటులో ఉండాలని జెడ్పీటీసీ వాగబోయిన రామక్క అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ముక్తి సత్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు గత మూడు నెలలో జరిగిన అభివృద్ధి పనులపై వివరించారు. ఎంపీటీసీలు కల్తి క్రిష్ణారావు, క్రిష్ణవేణి, ఎంపీడీఓ సత్యనారాయణ, సూపరిడెంటెంట్ ప్రవీన్‌రాజ్ అధికారులు పాల్గొన్నారు.



గుండాల: సమావేశానికి హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులు

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

కరకగూడెం: మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రేగా కాళికా అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ కార్యాలయం సాదాసీదాగా జరిగింది. ఈ సమావేశానికి అన్ని శాఖల వారు హాజరు కాలేదు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... ప్రజల సమస్యలను తెలుసుకొని సమస్యలను తీర్చే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బి.శంకర్, తహసీల్దార్ కె.చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.



కరకగూడెం: మాట్లాడుతున్న ఎంపీపీ కాళికా

సీఎంపై విమర్శలు సరికాదు..



బూర్గంపాడు: మాట్లాడుతున్న నాయకులు

బూర్గంపాడు: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిగుజారుడు విమర్శలు సరికాదని మండల కాంగ్రెస్ నాయకులు తప్పు పట్టారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. బాల్క సుమన్ తన విమర్శలను వెనక్కి తీసుకుని ముఖ్యమంత్రికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మందా నాగరాజు, తాళ్లూరి చక్రవర్తి, బర్ల నాగమణి, సుధాకర్‌రెడ్డి, గుండె వెంకన్న, సాంబ, సెనగ కిషోర్, రేణుక, చోటే, నాగమురళి, ప్రభాకర్, చిప్పా రాజు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్/మణుగూరు టౌన్: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ, యుజవన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మండలాధ్యక్షుడు పీరినాకి నవీన్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కురం వీరన్న, పట్టణాధ్యక్షుడు శివసైదులు. వైస్ ఎంపీపీ కెవి రావు, నాయకులు కురం రవి, సామా శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, జాన్, పుచ్చకాయల శంకర్, తరుణ్ రెడ్డి, వెంకట్రావుగౌడ్, ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు, ఎంకెఎం రాజు, రామిరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే అర్హత, స్థాయి బాల్క సుమన్‌కు లేదని కాంగ్రెస్ మండల నాయకుడు ముత్తినేని శ్రీనివాసరావు అన్నారు. అశ్వాపురంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

కొండరెడ్ల స్థితిగతులపై సమావేశం

దమ్మపేట: స్థానికల తహసీల్‌లో తహసీల్దార్ ముజాహిద్ అధ్యక్షతన మంగళవారం కొండరెడ్ల జీవన విధానం, స్థితిగతులపై అవగాహన సమావేశం నిర్వహించారు. పీఎం జన్‌మన్ పథకంలో భాగంగా మండలంలోని పూసుకుంట గ్రామంలో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పథకంపై లబ్ధిదారులతో చర్చించామని, ఇదే అంశంపై ఈ నెల 9న తదుపరి సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

కటౌట్ల ఏర్పాట్లపై కఠినంగా వ్యవహరించాలి

భద్రాచలంఅర్బన్: ప్రమాదాలకు కారణం అవుతున్న భారీ కటౌట్లపై అధికారులు కఠినంగా వ్యవహరించి ప్రమాదాలు నివారించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నర్సారెడ్డి మంగళవారం ఆయన మాట్లాడుతూ.. సోమవారం పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందటానికి అతివేగంతో పాటు కొత్త మార్కెట్ సెంటర్లో ఏర్పాటు చేసిన భారీ కటౌట్ కూడా కారణమని ఆరోపించారు.

వృత్తిదారులకు రుణాలివ్వాలి

చంద్రుగొండ: చేతి వృత్తిదారులకు రుణాలు ఇవ్వాలని నాయీబ్రాహ్మణసంఘం మండల అధ్యక్షుడు కడియాల హుసేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం కార్యాలయంలో మంగళవారం సంఘం సమావేశం నిర్వహించారు. నాగేశ్వరరావు, కడియాల వెంకటేశ్వర్లు, పుల్లయ్య, జనార్ధన్, రమేష్, రాంమ్మూర్తి, కనకరాజు, నరేంద్ర పాల్గొన్నారు.

సీఐని కలిసిన నాయకులు

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం సీఐ బి.అశోక్‌ను కాంగ్రెస్ నాయకులు మంగళవారం పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, తోటమల్ల సుధాకర్‌రావు, తెల్లం హరికృష్ణ, వర్షా చిన్నారావు, మడకం నాగేంద్రబాబు, కోడి చంటి, కొట్టెం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నియమాలు పాటించాలి

ములకలపల్లి: ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఎస్సై రాజమౌళి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలను సందర్భంగా బస్టాండ్ సెంటర్లో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో మాట్లాడారు. వాహనాలకు అన్నిరకాలు పత్రాలు ఉండాలని, మద్యం సేవించి, వాహనాలు నడుపొద్దన్నారు.

అంకితభావంతో ఆదర్శంగా నిలుద్దాం



మాట్లాడుతున్న రాంచందర్

మణుగూరు టౌన్: అంకిత భావం, సమష్టి కృషితో నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు ఆదర్శంగా నిలుద్దామని ఏరియా జీఎం, మల్టీ డిపార్ట్‌మెంట్ బృందం కన్వీనర్ దుర్గం రాంచందర్ అన్నారు. మంగళవారం పీకేఓసీ–2ను సందర్శించి ఉద్యోగులకు, అధికారులకు మన సంస్థ, మన గని, మన బాధ్యత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓసీ–2లో కార్మికులు, అధికారులు అనే తేడాలు లేకుండా సమష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలు చేరుకోవడం జరిగిందని మున్ముందు ఏరియా లక్ష్యాలు సాధించాలన్నారు. అనంతరం 2023– 24 జనవరి వరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ వెలికితీత వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు వీసం కృష్ణయ్య, నర్సిరెడ్డి, వీరబద్రరావు, రమేష్, వెంకట్రావు, అనురాధ, రాంబాబు, వీరభద్రుడు, కృష్ణమూర్తి, శ్రీనివాస్, మదార్ సాహెబ్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ బ్రాంచి సెక్రటరీ కృష్ణంరాజు, అధికారులు, ఉద్యోగులు, నాయకులు తదితరులు ఉన్నారు.

సమ్మెను విజయవంతం చేయండి

అశ్వారావుపేటరూరల్: ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కోరారు ఆశ కార్యకర్తలకు కనీస వేతనంగా రూ.26వేల రూపాయాలు ఇవ్వాలని మంగళవారం మండలంలోని వినాయకపురం, గుమ్మడవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులకు వినతి పత్రాలను అందించారు. భారతి, నాగమణి, రాధా, చిలకమ్మ ఉన్నారు.

ములకలపల్లి : ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మె పోస్టర్లను మండలకేంద్రంలో ఆవిష్కరించారు. తెలంగాణా జీపీ వర్కర్స్ జేఏసీ మండల కన్వీనర్ గంటా శ్రీనివాసరావు, సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు, రుక్మాంగధరావు, శ్రీను, రమేశ్, నాగరాజు, వెంకటేశ్వర్లు, ప్రసాద్, కృష్ణ ఉన్నారు.

దుమ్ముగూడెం: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండలంలోని ఆశ వర్కర్లు తెలంగాణ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ఆశ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో డాక్టర్లు పుల్లారెడ్డి, రేణుకారెడ్డి, సుభాష్‌లకు సమ్మె నోటీసులను అందజేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.పద్మ, భాగ్య, శిరోమణి, భద్రమ్మ, సుజాత, నర్సు, జానకి పాల్గొన్నారు.

మణుగూరు టౌన్: సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో సమ్మె నోటీసులు అధికారులకు అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు కొడిశాల రాములు, శ్రీను, సత్రపల్లి సాంబశివరావు, నాగేశ్వరరావు, రమణ, సాయమ్మ తదితరులు ఉన్నారు.

మణుగూరు రూరల్: దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో కోరారు. నాయకులు లక్ష్మీనారాయణ, జీవి రావు, సుధాకర్, బ్రహ్మాచారి, శ్రీనివాస్, కృష్ణయ్య, రాసుద్దీన్, భద్రం, జానయ్య, నాగేశ్వరరావు, సంజీవరావు ఉన్నారు.

సిద్ధమవుతున్న గోటి తలంబ్రాలు



తలంబ్రాలను ఒలుస్తున్న మహిళలు

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం గ్రామంలోని శ్రీ ఆత్మారామా చంద్రస్వామి వారి ఆలయంలో శ్రీ రామనవమికి శ్రీ సీతారాముల కల్యాణానికి సమర్పించేందుకు గోటి తలంబ్రాలు ఒలిచే కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ఆర్ఎస్ఎస్ ఫుల్ టైమర్ కంద్రపు త్రినాథ్‌రెడ్డి, గడ్డం బాలాజీ, రుక్మిణి, లావణ్య, శారద, సంధ్య పాల్గొన్నారు.

శంకుస్థాపన

అశ్వాపురం: మండలపరిధిలోని చింతిర్యాల క్రాస్ రోడ్డు నుంచి చింతిర్యాల గ్రామం వరకు చేపడుతున్న బీటీ రోడ్డు మరమ్మతులకు ఎంపీపీ ముత్తినేని సుజాత మంగళవారం శంకుస్థాపన చేశారు. జిల్లా, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షర్పియుద్దిన్, ఖదీర్, ఎంపీటీసీ ఏనిక రవి, పున్నారెడ్డి, సతీష్, అనిల్‌కుమార్, రాజు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా 'ఆశా' డే

దమ్మపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణిదీప్ అధ్యక్షతన వైద్య సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీపీ సోయం ప్రసాద్, సూపర్‌వైజర్ రామారావు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న ఈఓ రమాదేవి

భద్రాచలంటౌన్: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యానికి గురైన ఉద్యోగికి వసుధ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న రమేష్‌కు అనారోగ్యంతో బాధపడుతుండగా ఈఓ రమాదేవి చేతుల మీదుగా రమేష్ భార్యకు రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు, కన్వీనర్ శ్రీనివాసరాజు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థినులు

ములకలపల్లి : కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్‌ను అందజేశారు. పుష్పాల చందర్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కస్తూర్బాగాంధీ, పూసుగూడెం, జగన్నాథపురం, కమలాపురం ఆశ్రమ పాఠశాలల పదోతరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎంపీటీసీ శనగపాటి మెహరమణి, పుష్పాల వెంకన్న, బండి కొమరయ్య. శనగపాటి సీతారాములు, పుష్పాల సాయి, పత్తీలాల్, దుర్గాప్రసాద్, నరి, హెచ్ఎంలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వన్య ప్రాణులను వేటాడితే చర్యలు తప్పవు

కరకగూడెం: వన్య ప్రాణులను వేటాడితే చర్యలు తప్పవని ఏడూళ్ల బయ్యారం రేంజర్ తేజశ్వి హెచ్చరించారు. మండలంలోని అంగోరుగూడెం, నీలాద్రిపేట, రేగళ్ల, నిమ్మగూడెం, అశ్వాపురం పాడు వలస ఆదివాసీ గ్రామాల్లో మంగళవారం ఆమె అటవీ శాఖ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గొత్తికోయల నుంచి సుమారు 20 బాణాలు, కేజీ ఉచ్చులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. అడవి జంతువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అడవుల్లో మంటలు పెట్టవద్దని, వన్య ప్రాణులకు ప్రాణహాని కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు చికమారి శ్రీను, గోవింద్, వెంకటేశ్వర్లు, బీట్ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ ప్రజావేదిక

దమ్మపేట: ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ వివరాల సమీక్షకు సంబంధించి మండల కేంద్రంలో ప్రజావేదిక కార్యక్రమం ఎంపీపీ సోయం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్‌లో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఉపాధి హామీ పనుల, సామాజిక తనిఖీ సమీక్షను ప్రిసైడింగ్ అధికారి ఎస్.రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఏపీఓ సుధాకర్, ఎస్ఆర్‌పీ సురేందర్‌బాబు, రమణ, వెంకటేశ్వరరావు, నాగప్రకాష్, అనుషా సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానం

దుమ్ముగూడెం : మండలంలోని నడికుడి పంచాయతీలో పదవీ విరమణ చేసిన పాలక వర్గానికి మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ తెల్లం రామకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ జంపన్న, ఎంపీటీసీ సోడే తిరుపతిరావు, వార్డు సభ్యులు దుర్గమ్మ, నాగేశ్వరరావు, లక్ష్మి, భద్రమ్మ, తిరుపతమ్మ, చలపతి, నాగమ్మ, వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి ఇర్ప శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

అశ్వాపురం: పదవీ విరమణ పొందిన మండలంలోని 24 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లను మండల కేంద్రంలోని రైతువేదికలో మండల ప్రజాపరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీడీఓ వరప్రసాద్, ఎంపీఓ శ్రీనివాస్, ఎంపీటీసీలు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దుమ్ముగూడెంలో..



అశ్వాపురంలో..

పాన్‌షాపుల్లో తనిఖీలు

భద్రాచలంఅర్బన్: ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు భద్రాచలం టౌన్ సీఐ నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పట్టణంలోని పాన్ షాపులలో మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాలు, గంజాయి రవాణా, ఇతర ప్రభుత్వ నిషేధిత వస్తువుల అక్రమ రవాణాపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

చంద్రుగొండ : మండలకేంద్రంలోని పాన్‌షాప్‌లు, ఫ్యాన్సీషాపుల్లో ఎస్సై మాచినేని రవి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేశారు. మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. సీఐ కరుణాకర్, ఎస్సైలు శ్రీకాంత్, శివరామకృష్ణ ఆధ్వర్యంలో దుకాణాల్లో ఈ తనిఖీలు నిర్వహించారు.



అశ్వారావుపేటరూరల్: తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్సై

మణుగూరు రూరల్: సీఐ రమాకాంత్ నేతృత్వంలో ఎస్సైలు శ్రీనివాస్, రాజేష్‌కుమార్‌లు తమ సిబ్బందితో పట్టణంలోని కిరాణా, పాన్ దుకాణాలను తనిఖీ చేశారు. ఎవరైనా గంజాయి, మత్తుపదార్థాల విక్రయాలకు పాల్పడిన, సేవించిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మణుగూరు రూరల్: తనిఖీ చేస్తున్న పోలీసులు



చంద్రుగొండలో..